# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం

## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్

## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది 31.03.2019 (ఆదివారం ఉదయం) వరకు

బులెటిన్ నెం . XXX /25/2019 తేది: 26.03.2019

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 35-40 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 19-27 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 37-43 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22-29 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

**వరి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో కాండం తొలుచు పురుగు ఆశించడమైనది. నివారణకు 2 గ్రా. కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా 0.4 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- వరిలో ఆకుముడత పురుగు ఆశించడమైనది. నివారణకు 2 గ్రా. కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా 0.1 మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో అగ్గితెగులు సోకుటకు అనుకూలం. తెగులును గమనించినచో నివారణకు 0.6 గ్రా. ట్రైసైక్లోజోల్ లేదా 1.5 మి.లీ. ఐసోప్రోథయోలేన్ లేదా 2.5 మి.లీ. కాసుగామైసిన్ మందును లీటరు నీటిలో కలిపి 10-15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

**మామిడి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మామిడిలో పిందె రాలుట నివారణకు, 0.25 మి.లీ. NAA మందును లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధితో రెండు సార్లు పిచికారి చేయాలి.
- మామిడిలో కాయ పరిమాణం పెరుగుటకు 10 గ్రా. 13-0-45 + 1.25 గ్రా. బోరాన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మామిడిలో బూడిద తెగులు ఆశించుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు, 3 గ్రా. నీటిలో కరిగే గంధకము లేదా 2 మి.లీ. హెక్సాకొనజోల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**మిరప**

- మిరపలో తామర పురుగులు మరియు నల్లి ఉధృతి గమనించినట్లయితే నివారణకు, 1.5 గ్రా. డిఫెన్థయూరాన్ లేదా 2 మి.లీ. క్లోర్ఫినాపిర్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో బూడిద తెగుళ్ళ వ్యాప్తికి అనుకూలం. నివారణకు, 3 గ్రా. నీటిలో కరిగే గంధకం లేదా 1 మి.లీ. డైనోకాప్ లేదా 1 మి.లీ అజాక్సి స్ట్రోబిన్ లేదా 0.4 గ్రా. మైక్లోబ్యుటానిల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

కూరగాయలు

- ప్రస్తుత పొడి వాతావరణ పరిస్థితులలో రసం పీల్చే పురుగుల ఉదృతి పెరిగే సూచనలున్నాయి. నివారణకు 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.3 గ్రా థయోమిథాక్సిమ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వంగలో కొమ్మ మరియు కాయ తొలుచు పురుగు ఉదృతి పెరిగే సూచనలున్నాయి. నివారణకు 0.4 గ్రా. ఫ్లుబెండమైడ్ లేదా 0.2 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు టమాటలో తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2 మి.లీ. డైమిథోయేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి) & అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901

**PROFESSORJAYASHANKARTELANGANASTATEAGRICULTURALUNIVERSITY**

**Agro Climate Research Centre (ACRC),**

**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**

**WEATHER BASED AGRO ADVISORIES FOR THE PERIOD ENDING 31.03.2019 (Till Sunday morning)**

**BulletinNo.XXX/25/2019** **Dt:26.03.2019**

During last three days mainly dry weather prevailed over different parts of the State. The maximum and minimum temperatures ranged between 35-40$^0$C and 19-27$^0$C respectively. As per the forecast received from Meteorological Centre, Hyderabad, dry weather may prevail over different parts of the state during next five days. The maximum and minimum temperatures are likely to range between 37-43$^0$C and 22-29$^0$C, respectively.

## WEATHER BASED AGRO-ADVISORIES

### Rice

- Prevailing weather conditions are congenial for the incidence of stem borer in rice. If noticed control it by spray Cartap Hydrochloride @ 2 g or Chlorantriniliprole @ 0.4 ml per litre of water.
- Incidence of Leaf Folder is noticed in rice. To control, spray Cartap Hydrochloride @ 2 g or Flubendiamide @ 0.1 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Blast disease in rice. To control, spray Tricyclazole @ 0.6 g or Isoprothiolane @ 1.5 ml or Kasugamycin @ 2.5 ml per litre of water twice in 10-15 days interval.

### Mango

- Prevent fruit drop in mango by spraying NAA @ 0.25 ml per liter twice at 15 days interval.
- Improve fruit size in mango by spraying 13-0-45 @ 10g per liter + Boron @ 1.25 g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Powdery Mildew in Mango. If noticed, control it by spraying Wettable Sulphur @ 3 g or Hexaconazole @ 2ml per liter of water.

### Chillies

- If incidence of Thrips and Mites are noticed in Chillies. To control, spray Diafenthiuron @ 1.5 g or Chlorfenapyr @ 2 ml per liter of water.
- The prevailing weather conditions are favorable for the incidence of Powdery Mildew diseases in Chillies. To Control, Spray Wettable Sulphur @ 3 g or Dinocap @ 1 ml or Azoxystrobin @ 1 ml or Myclobutanil @ 0.4 g per liter of water.

### Vegetables

- The prevailing dry weather conditions are congenial for incidence of sucking pests in vegetables. To control, spray Fipronil @ 2ml or Thiomethoxim @ 0.3g per litre of water.

- Prevailing weather conditions are congenial for the incidence of Shoot & Fruit Borer in Brinjal. To control, spray Flubendiamide @ 0.4 g or Chlorantriniliprole @ 0.2ml per liter of water two times at weekly interval.
- Prevailing weather conditions are congenial for the incidence of Thrips in Tomato. Monitor the pest, if noticed control it by spraying Dimethoate @ 2 ml per liter of water.

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC), PJTSAU,**
**Rajendranagar, Hyd-30.**